# జగద్గురు పీఠము

## మేధాం మే ఇంద్రో దధాతు

| | |
|---|---|
| I | **మేధాం మే ఇంద్రో దధాతు** |
| | నాకు ఇంద్రుడు మేధస్సును ప్రసాదించు గాక! |
| II | **మేధాం దేవీ సరస్వతి** |
| | మేధస్సుకు అధిదేవత యైన సరస్వతి నాయందు ప్రసన్నమై యుండు గాక! |
| III | **మేధాం మే అశ్వినా ఉభౌ** |
| | కుడి ఎడమల (మెదడు)గా ఉండు విశ్వేదేవతలయిన అశ్వినులు, వారి ఆశీర్వచనమును నాకు అందించు గాక! |
| IV | **ఆధత్తాం పుష్కర స్రజాః** |
| | పుష్కర మాల (సహస్రారదళ పద్మము మరియు మిగిలిన ఆరు పద్మములు) దృఢమై ఉండు గాక! |
| V | **ఆప్యాయంతు మమాంగాని** |
| | నా దేహమునందలి అన్ని అవయవములు దృఢముగా మేధస్సు వైపునకు మరియు ఆరు పద్మములమాలిక (శక్తి కేంద్రముల) వైపునకు ఉన్ముఖమై ఉండు గాక! |
| VI | **వాక్ ప్రాణ శ్చక్షుః శ్రోత్ర మథో బల మింద్రియాణి చ సర్వాణి** |
| | నా వాక్కు, ప్రాణములు, కన్నులు, చెవి, మూలాధార శక్తి, ఇతర ఇంద్రియములు మరియు మిగిలిన అవయవము లన్నియు |
| VII | **సర్వం బ్రహ్మోప నిషదం** |
| | బ్రహ్మము యొక్క సాన్నిధ్యము యందు ఉండు గాక! |
| VIII | **మాఽహం బ్రహ్మ నిరాకుర్యాం** |
| | నేను ఎన్నడును బ్రహ్మమును నిరాకరింపకుండెదను గాక! |
| IX | **మా మా బ్రహ్మ నిరాకరోతు** |
| | బ్రహ్మము నన్ను నిరాకరింపకుండు గాక! |
| X | **అనిరాకరణమస్తు** |
| | నా నిరాకరణము బ్రహ్మమునందు లేకుండా ఉండు గాక! |

| | |
|---|---|
| XI | **అనిరాకరణము ఉస్తు** |
| | బ్రహ్మము యొక్క నిరాకరణము నా యందు ఉండకుండు గాక! |
| XII | **తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మా:** |
| | ఉపనిషత్తులలో చెప్పబడిన ధర్మములు నా ఆత్మ యందు నిలచు గాక! |
| XIII | **తే మయిసంతు** |
| | అవి నాయందు నిలచు గాక! |
| XIV | **తే మయిసంతు** |
| | అవి నాయందు నిలచు గాక! |
| | **ఓమ్ శాంతిశ్శాంతిశ్శాంతిః** |

## వివరణ

నాకు ఇంద్రుడు మేధస్సును ప్రసాదించు గాక! మేధస్సుకు అధిదేవత యైన సరస్వతి నాయందు ప్రసన్నమై యుండు గాక! కుడి ఎడమలుగా ఉండు విశ్వేదేవతలయిన అశ్వినులు, వారి ఆశీర్వచనమును నాకు అందింతురు గాక! పుష్కర మాల (సహస్రారదళ పద్మము మరియు మిగిలిన ఆరు పద్మములు) దృఢమై ఉండు గాక! నా దేహమునందలి అన్ని అవయములు దృఢముగా మేధస్సునకు మరియు ఆరు కేంద్రముల వైపునకు ఉన్ముఖమై ఉండును గాక! నా వాక్కు, ప్రాణములు, కన్నులు, చెవి, మూలాధార శక్తి, ఇతర ఇంద్రియములు మరియు మిగిలిన అవయవము లన్నియు బ్రహ్మము యొక్క సాన్నిధ్యము యందు ఉండు గాక! నేను ఎన్నడును బ్రహ్మమును నిరాకరింపకుండెదను గాక! బ్రహ్మము నన్ను నిరాకరింపకుండు గాక! నా నిరాకరణము బ్రహ్మమునందు లేకుండా ఉండు గాక! బ్రహ్మము యొక్క నిరాకరణము నా యందు ఉండకుండు గాక! ఉపనిషత్తులలో చెప్పబడిన ధర్మములు నా ఆత్మ యందు నిలచు గాక! అవి నాయందు నిలచు గాక! అవి నాయందు నిలచు గాక! ప్రజ్ఞ, శక్తి మరియు పదార్థ లోకముల యందు శాంతి నిండుగాక.

మేధాం మే ఇంద్రో దధాతు (MP3, 2.0 MB)

http://worldteachertrust.org/te/web/meditation/medham_me